క్లుప్తంగా

దిశ స్టేషన్ ఎస్సైగా క్రాంతిప్రియ



ఏఎస్పీ భాస్కరరావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్సై క్రాంతిప్రియ

ఏలూరు టౌన్: ఏలూరు దిశ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా క్రాంతిప్రియ బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కరరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న దిశ యాప్‌పై మహిళలు, యువతులు, విద్యార్థినులకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించాలని, తమకు జరిగే అన్యాయాలపై పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసేలా చైతన్యవంతులను చేయాలని అన్నారు. దిశ యాప్‌పై విద్యా సంస్థల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.

చేగువేరా పోరాటం స్ఫూర్తి



చే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్): చేగువేరా స్ఫూర్తితో యువత ఉద్యమించాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. సీపీఐ స్థానిక జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో చేగువేరా 56వ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. చే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు బండి వెంకటేశ్వరరావు, పుప్పాల కన్నబాబు, కడుపు కన్నయ్య, బళ్ల కనకదుర్గారావు, తమ్మా విశ్వేశ్వరరావు, యర్రా వెంకటేశ్వర్లు, గేడెల నాగేశ్వరరావు, ఎ.అప్పలరాజు, పాల కృష్ణ, మన్నవ యామిని జి.స్వాతి, స్వప్న పాల్గొన్నారు.

నేడు జిల్లా స్థాయి సదస్సు

ఏలూరు (టూటౌన్): దళిత ఆదివాసీ మేనిఫెస్టో–2024పై స్థానిక ఇండోర్ స్టేడియం ఎదుట ఉన్న లేడీస్ క్లబ్‌లో మంగళవారం జిల్లా స్థాయి సదస్సు నిర్వహించనున్నట్టు డీబీఆర్సీ జిల్లా కన్వీనర్ సింగవరపు జ్యోతి తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలు 23 శాతం ఉన్నారని, వీరు సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన ప్రతిపాదనలు తయారుచేసి ప్రభుత్వానికి అందజేస్తామని పేర్కొన్నారు. ఈ మేనిఫెస్టోను 2024 ఎన్నికల్లో పోటీ చేసే అన్ని రాజకీయ పార్టీలకు అందజేస్తామని తెలిపారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాయే లక్ష్యం



విద్యుత్ ఈఈ నటరాజన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయ రహిత విద్యుత్ అందించడమే ప్రధాన లక్ష్యమని ఈపీడీసీఎల్ ఏలూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జేపీబీ నటరాజన్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం సర్కిల్‌లో విద్యుత్ డిప్యూటీ ఈఈగా పని చేస్తూ పదోన్నతిన నటరాజన్ సోమవారం ఏలూరు విద్యుత్ భవన్‌లో ఈఈగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా 2న విద్యుత్ ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, ఏలూరు డివిజన్‌ను ప్రథమస్థానంలో నిలపడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ యూనియన్ల నాయకులు నటరాజన్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ ఓసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిస్కం కార్యదర్శి తురగా రామకృష్ణ, అసోసియేషన్ నాయకులు కె.గోపాలకృష్ణ, ఎం నిరంజన్, సీహెచ్‌పీ శ్రీనివాస్, ఎస్ఆర్‌సీ మూర్తి, కె.విజయలక్ష్మి, పి.భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

వైభవంగా గంగానమ్మ జాతర



విశేష అలంకరణలో గంగానమ్మ

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక కొత్తపేట 35, 40 డివిజన్లలో గంగానమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం నగర వీధుల్లో నిర్వహించిన అమ్మవారి ఊరేగింపు సినీ కోయ డాన్స్, గోపాల గోపాల వేషధారణ, భూత, బేతాళ వేషధారణ, కాంతార వేషధారణ, శక్తివేషాలతో కళాకారులు అలరించారు. ఆలయం వద్ద కాళికాదేవి బొమ్మ, పూల డెకరేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా 40వ డివిజన్ కార్పొరేటర్ తుమరాడ స్రవంతి నాగరాజు మాట్లాడుతూ ఇప్పటివరకు గౌరీ పరమేశ్వరుల వేడుకలు నిర్వహించామని, ఈ ఏడాది మొట్టమొదటిగా గంగానమ్మ సంబరాలు 35, 40 డివిజన్ భక్తులందరూ కలిసి నిర్వహించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బుగ్గ నాగరాజు, గౌరవ అధ్యక్షుడు మల్లిమొగ్గల సుధాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు గారపాటి వీరస్వామి, తాబేలు కుమార్, దేవతోటి ప్రసాద్, సేనాపతి రాజు, తిరుమల జగదీష్, కొంపల్లి దుర్గాప్రసాద్, గొంతిన రామకృష్ణ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కాన్షీరామ్‌కు నివాళి



కాన్షీరామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్) : భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానాలను నూరు శాతం అమలు చేసిన వ్యక్తి కాన్షీరామ్ అని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మెండెం సంతోష్ కుమార్ కొనియాడారు. స్థానిక నరసింహారావుపేటలోని ఎస్సీఆర్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో కాన్షీరామ్ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో అత్యధిక జనాభా గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు 80 శాతం ఉంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు 15 శాతం జనాభా గల బహుజనేతరులు ఈ దేశాన్ని పాలిస్తున్నారని చెప్పారు. జనాభా నిష్పత్తిలో రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని నాడే ఉద్యమం చేపట్టిన మహనీయుడు కాన్షీరామ్ అని గుర్తుచేశారు. కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర కార్యదర్శి కొరబండి బాబూరావు, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం ఏలూరు నగర అధ్యక్షుడు సురేష్ కుమార్, నాయకులు కె.రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గొప్పయోధుడు కాన్షీరామ్

బలహీన వర్గాలకు ఆత్మస్థైర్యాన్ని నింపిన గొప్పయోధుడు కాన్షీరామ్ అని బహుజన నాయకులు మేతర అజయ్ బాబు అన్నారు. స్థానిక ఎస్సీ, ఎస్టీ బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం కాన్షీరామ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అజయ్ బాబు, సిర్రా భరత్‌లు కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేవరపల్లి రత్నబాబు, కందుల దేవరాజ్, సాంగ రాంబాబు, షేక్ అమీరా, మందపల్లి సునంద కుమారి, తెట్ల కృష్ణారావు, తోటకూర రవి తదితరులు పాల్గొన్నారు.

పోటీతత్వంతో చదవాలి



విద్యార్థులకు బ్యాడ్జీలు అందించిన డీఈఓ శ్యామ్ సుందర్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): విద్యార్థులంతా పోటీతత్వంతో చదివి అత్యధిక మార్కులు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శ్యామ్ సుందర్ సూచించారు. సోమవారం స్థానిక సత్రంపాడు ఎంపీపీ పాఠశాలను ఆయన సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. 10వ తరగతిలో విద్యార్థులు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రథమ స్థానాల్లో నిలిచి ప్రభుత్వం అందిస్తోన్న నగదు బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు. ఇటీవల నిర్వహించిన ఎఫ్ఏ 2 పరీక్షల్లో పాఠశాల స్థాయిలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు డీఈఓ బ్యాడ్జీలను అందజేశారు. సెల్ఫీ విత్ టాపర్స్ భాగంగా విద్యార్థులతో సెల్ఫీ దిగారు. అనంతరం వర్క్ బుక్స్ పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. జగనన్న గోరుముద్దలో వడ్డిస్తున్న పదార్థాలను పరిశీలించి, పాఠశాల పరిశుభ్రత, తరగతి గదులు, వాష్ రూమ్స్ నిర్వహణలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వి.కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళను రక్షించిన పోలీసులు

ఏలూరు టౌన్: తనను పట్టించుకోవటంలేదని, తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన మహిళను పోలీసులు రక్షించారు. ఏలూరు నగరంలోని సీఆర్ఆర్ కళాశాల సమీపంలో మినీబైపాస్‌కు వెళ్లే రైల్వే లోబ్రిడ్జి వద్ద పట్టాలపై ఆత్మహత్యాయత్నానికి మహిళ ప్రయత్నించింది. విషయం తెలుసుకున్న త్రీటౌన్ పోలీసులు సీఐ కోమాకుల శివాజీ ఆధ్వర్యంలో మహిళను రక్షించారు. ఏలూరుకు చెందిన మహిళ ఆత్మహత్యకు ప్రయత్నిస్తుండగా స్థానికులు 112కు కాల్ చేసి సమాచారం అందించారు. వెంటనే త్రీటౌన్ పోలీసులు వెళ్లి ఆమెను రక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆమెను జాగ్రత్తగా చూసుకోవాలని కుమారుడు, కోడలికి సూచించి ఇంటికి పంపారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ఏలూరు టౌన్: ఏలూరు త్రీటౌన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న నిందితుడు వల్లాల మోసారావు అలియాస్ మోజెష్‌ను ఏలూరు త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఏలూరు అర్బన్ తహసీల్దార్ సోమశేఖర్ సమక్షంలో నిందితుడ్ని అదుపులోకి తీసుకుని అతని నుంచి 1.3 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు త్రీటౌన్ సీఐ కోమాకుల శివాజీ తెలిపారు. నిందితుడు గుంటూరు జిల్లా నిదానంపాడుకు చెందిన వ్యక్తి కాగా.. కొంతకాలంగా ఏలూరులోనే తన కుటుంబంతో సహా ఉంటున్నాడు. నిందితుడు మోసారావు మార్చి, ఆగస్టు నెలలో గంజాయి వ్యాపారం చేసినట్లు కేసులు నమోదు కాగా, అతను పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నాడు. పోలీసులు అతని కోసం గాలింపు చర్యలు చేపట్టిన నేపథ్యంలో ఆదివారం సాయంత్రం అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించినట్లు సీఐ శివాజీ తెలిపారు. త్రీటౌన్ పరిధిలో గంజాయి, మత్తుపదార్థాలు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మంత్రి రోజాకు క్షమాపణ చెప్పాలి

దెందులూరు: పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజాకు మాజీ మంత్రి బండారు సత్యనారాయణ క్షమాపణ చెప్పాలని విజయవాడ కనక దుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత డిమాండ్ చేశారు. సోమవారం దెందులూరులో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారు రాష్ట్ర మంత్రిపై చేసిన వ్యాఖ్యలు క్షమించరాని విషయమన్నారు. మంత్రికి క్షమాపణ చెప్పే వరకు మహిళలంతా ఉద్యమిస్తామని అన్నారు. మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేసే వారిని కఠినంగా శిక్షించాలని వేదకుమారి డిమాండ్ చేశారు.

పేదలకు సంపూర్ణ ఆరోగ్యం

దెందులూరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రజలకు వరమని సీతంపేట సర్పంచ్ పరసా లక్ష్మీ సుజాత అన్నారు. సోమవారం సీతంపేటలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 660 మందికి 20 విభాగాల్లో వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారని వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి) తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రియదర్శిని, ఎంపీడీఓ ఏబీపీపీ లక్ష్మి, వైద్య బృందం, వైఎస్సార్ సీపీ నాయకులు కనకరాజు, ఉదయ భాస్కర్ ఉన్నారు.

రజకుల అభివృద్ధికి కృషి అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న కట్లయ్య

ఏలూరు (టూటౌన్): రజకుల సంక్షేమం, అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తోన్న కృషి అభినందనీయమని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రజక జన సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి చిలకలపల్లి కట్లయ్య అన్నారు. స్థానిక ఏటిగట్టులోని జిల్లా రజక జన సంఘం కార్యాలయంలో సోమవారం రజక ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రజకులకు సంబంధించి అనేక కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటుగా జీఓలను విడుదల చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాలో రజక వృత్తిదారుల చెరువులను క్రమబద్ధీకరణ చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీఓలను అధికారులు తక్షణ అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రజకుల జీఓలపై పంచాయతీల్లోని పలువురు అధికారులు అవగాహన లేకపోడం వల్ల తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని వివరించారు. ఈ సందర్భంగా నరసాపురం మండలం అప్పలరాజుగూడెం గ్రామ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగాధర్ రాంబాబు, ఉపాధ్యక్షుడిగా బొడ్డు పుల్లారావు, కార్యదర్శిగా ఉండి కిషోర్, సహాయ కార్యదర్శిగా పానాజు శ్రీను, కోశాధికారిగా గంగాధర్ సీతయ్య, సలహా సభ్యులుగా కుమ్మరికుంట చిట్టయ్య, బొడ్డు సత్యనారాయణ, తొమ్మిది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. సమావేశంలో సీనియర్ రజక నేతలు కుమ్మరికుంట వీర్రాజు, విశల శ్రీనివాస్, పొట్లూరు మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ టన్నుకు రూ.18 వేలు ఇవ్వాలి



మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం నాయకులు

ఏలూరు (టూటౌన్): కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఆయిల్ పామ్ రైతులు కుదేలవుతున్నారని ఏపీ రైతు సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక పవరుపేటలోని అన్నే భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. విదేశీ క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకం కేంద్ర ప్రభుత్వం ఎత్తేయడం వల్ల ఎత్తివేయడం వల్ల దేశీయంగా ఆయిల్ పామ్ గెలల ధరలు తగ్గిపోయి ఆయిల్ పామ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ నర్సింహ, కార్యదర్శి కె.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు అన్నారు. ఆయిల్ పామ్ గెలల టన్ను ధర ఆగస్టులో రూ.12,900 ఉండగా సెప్టెంబర్‌లో రూ.12,122లకు తగ్గిపోయిందని తెలిపారు. విదేశీ వంట నూనెల దిగుమతితో ఆయిల్ పామ్ రైతులను దెబ్బ తీయడం తగదన్నారు. గతేడాది టన్ను ఆయిల్‌పామ్ గెలల ధర రూ.23 వేలు ఉండగా ప్రస్తుతం సగానికి తగ్గిపోయిందన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.18 వేలు ప్రకటించాలని కోరారు.

జీఎస్టీ ఎత్తివేయాలని ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న మెడికల్ రిప్రజెంటేటివ్స్

ఏలూరు (టూటౌన్): దేశంలో మందులు, వైద్య పరికరాలపై జీఎస్టీ ఎత్తి వేయాలని, మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు సేల్స్ ప్రమోషన్ యాక్ట్ 1976ను పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం సాయంత్రం ఏలూరు కలెక్టరేట్ వద్ద మెడికల్ రిప్రజెంటేటివ్‌లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వీవీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చాక అన్ని రకాల వస్తువులపై జీఎస్టీ విధించిందని చెప్పారు. మందులు, వైద్య పరికరాలపై జీఎస్టీ వేయడం ద్వారా కేంద్రం కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతోందని ఆరోపించారు. ఇప్పటికైనా వాటిపై జీఎస్టీ ఎత్తి వేయాలని కోరారు. మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కు సేల్స్ ప్రమోషన్ 1976 యాక్ట్ పునరుద్ధరణ చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సేల్స్ మాన్‌లకు చట్టబద్ధ విధివిధానాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. రిప్స్‌కు ప్రభుత్వ ఆసుపత్రి, ఇనిస్టిట్యూట్‌లందు పనిచేసుకొనేలా నిబంధనలు అమలు చేయాలన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు బీవీవీ సత్యనారాయణ, కార్యదర్శి సీహెచ్ సీతయ్య, ఉపాధ్యక్షుడు మహేష్, ఆంటోని తదితరులుపాల్గొన్నారు.

వార్డు మెంబరు రామకృష్ణ మృతిపై దర్యాప్తు చేయాలి



రామకృష్ణ మృతదేహం వద్ద ధర్నా చేస్తున్న బంధువులు, గ్రామస్తులు

దెందులూరు: మండలంలోని గాలాయగూడెంకు చెందిన పంచాయతీ వార్డు మెంబరు ఏనుగు రామకృష్ణ (30) సహజ మరణం కాదని, ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి వాస్తవాలను వెలికి తీయాలని మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు సోమవారం రాత్రి ధర్నా చేశారు. రామకృష్ణ ఆదివారం సాయంత్రం తన వాహనంపై ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పెదవేగి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో రామకృష్ణ మృతదేహాన్ని సోమవారం ఉదయం అతని బంధువులు గుర్తించారు. వాహనం తాళం, మృతదేహం పడి ఉన్న తీరు అనుమానాస్పదంగా ఉందని వారన్నారు. ముమ్మాటికీ ఇది సహజ మరణం కాదని, దీని వెనుక ఉన్న సూత్రధారులు, కుట్రదారులను పోలీసులు కనిపెట్టి తగిన చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మృతదేహంతో గాయాలగూడెం రహదారిపై మధ్యాహ్నం ధర్నా నిర్వహించారు. సీఐ దుర్గాప్రసాద్, ఎస్సైలు ఐ.వీర్రాజు, లక్ష్మణ్, పోలీస్‌స్టేషన్ సిబ్బంది అక్కడికి వచ్చి మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని సీఐ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. రామకృష్ణ భార్య, కుమారుడు ఉన్నారు. మృతుడు ఏనుగు రామకృష్ణ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని కాల్స్, మెసేజ్‌లపై దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

భవన నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



గ్రామ సచివాలయ భవనాలను పరిశీలించిన ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు

పెదపాడు: గ్రామ సచివాలయం, ఆర్‌బీకే భవనాలను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడు మండలం సత్యవోలులో నిర్మిస్తున్న గ్రామ సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వెల్ నెస్ సెంటర్లను ఆమె సోమవారం పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణాలను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం శ్మశాన వాటికను సందర్శించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు అంచనాలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. తాండ్ర పాపారాయుడు విగ్రహం సెంటర్‌లో కాలువపై వంతెన అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ లీలీమోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సీహెచ్ రమేష్, ఏఈ శ్రీనివాస్, ఉపసర్పంచ్ పెంకి శ్రీనివాసరావు, వైకుంఠపు ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

మైక్రో ఫిల్టర్ల పరిశీలన

మైక్రో ఫిల్టర్ ట్రయల్ రన్ నిర్వహించాలని జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడు మండలం సత్యవోలులో ఇటీవల నిర్మించిన మైక్రో ఫిల్టర్లను సోమవారం ఆమె పరిశీలించారు. మైక్రో ఫిల్టర్ కారణంగా శుద్ధిచేసిన జలాలను ప్రజలకు అందించే అవకాశముందన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, పీఆర్ డీఈ లీలామోహన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సీహెచ్ రమేష్, ఉపసర్పంచ్ పెంకి శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రమేష్, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోళ్ల వ్యర్థాల వాహనం సీజ్

పెదపాడు: కోళ్ల వ్యర్థాల వాహనాన్ని పోలీసులు సోమవారం సీజ్ చేశారు. పెదపాడు మండలం నాయుడుగూడెం శివారు ప్రాంతమైన కేవీకే పురం నుంచి నాయుడుగూడెం వైపునకు వాహనాన్ని పట్టుకుని అందులో ఉన్న తొమ్మిది టన్నుల కోళ్ల వ్యర్థాలను ధ్వంసం చేశారు. డ్రైవర్, హెల్పర్, వాహన యజమాని, చేపల చెరువు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై చల్లా కృష్ణ తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

పెదపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. పెదపాడు మండలం సకల కొత్తపల్లిలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆమె పాల్గొన్నారు. ఓపీ రిజిస్ట్రేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందులు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఎస్ కొత్తపల్లిలో 230 మంది పరీక్షలు చేయించుకోవడం మంచి పరిణామమని ఆమె అన్నారు. ప్రతి మూడు నెలల కొకసారి గ్రామాల్లో ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు నిర్వహిస్తామని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని ఆమె చెప్పారు. వైద్యులు పాల్, చక్రధర్, ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గాప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, సర్పంచ్ చేపేని రంగారావు, వైకుంఠపు ధనంజయ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గార్లమడుగు విద్యార్థి

పెదవేగి : జిల్లా స్థాయి కోకో జూనియర్స్ విభాగంలో గార్లమడుగు 10వ తరగతి విద్యార్థి భీమడోలు వినయ్‌కుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల హెచ్‌ఎం డి.అప్పారావు తెలిపారు. కె.గోకవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో వినయ్ ఎంపికకావడంపై ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. వినయ్‌కుమార్ చిత్తూరులో ఈనెల 20 నుంచి నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. వినయ్‌తోపాటు మరో ముగ్గురు పూర్వ విద్యార్థులు కూడా పాల్గొంటారని హెచ్‌ఎం తెలిపారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	38
డి.తిరుమల ఏలురు బీహెచ్‌ఈఎల్	22.15	37
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	43
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	33

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	28
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	29
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	31
ఏలూరు - జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	32
ఏలూరు బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	29
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	28
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -తిరుపతి	16.00	4830	33

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర		
టమాటాలు	20	అరటి కాయ (1)	07-10
వంకాయలు (గులాబీ)	40	చిక్కుడు కాయలు	100
వంకాయలు (కాంతులు)	44	చామదుంపలు	40
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	05-07
బెండకాయలు	20	కంద	40
పచ్చిమిర్చి	36	బీట్‌రూట్	38
కాకర కాయలు	24	కీరా దోస	40
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	100
క్యాబేజీ	20	అల్లం	120-240
క్యారెట్	36	కొత్తిమీర (కట్ట)	35
దొండకాయలు	28	పాలకూర	12
బంగాళదుంపలు	26	చుక్కకూర	12
ఉల్లిపాయలు	32	తోటకూర	12
గోరుచిక్కుడు	32	గోంగూర	07
దోసకాయలు	20	పుదీనా	05
అనపకాయ (1)	15-20	క్యాప్సికమ్	90
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	40
		నిమ్మకాయలు (డజను)	--